విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
సోమవారం, 4 ఆగస్టు 2025 8 పేజీలు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం అందరి బాధ్యతని విద్యానగర్ ఎన్‌బికేఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌సిసి అధికారి గోవిందు మాధవయ్య పేర్కొన్నారు. ఎన్‌బికేఆర్ ఎన్‌సిసి ఆర్మీ విభాగం క్యాడెట్లుతో పునీత్ సాగర్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సందర్శన స్థలమైన తూపిలిపాలెం బీచ్ వద్ద ఆదివారం శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అక్కడ పడి ఉన్న ప్లాస్టిక్ బాటిల్స్, ఇతర చెత్తను తొలగించి బీచ్ ను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో దుగరాజపట్నం మెరైన్ ఎస్ఐ సౌమ్య, ఎన్‌సిసి అధికారి లెఫ్ట్ నెంట్ అధికారి గోవిందు మాధవయ్య, ఎన్‌సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

- విశాలాంధ్ర-కోట

ఎరుపెక్కిన సూళ్లూరుపేట

..మిగతా 5లో

- ఘనంగా ప్రారంభమైన సిపిఐ జిల్లా రెండవ మహాసభలు

సోంపేట భూములు బడా బాబులకు అప్పగిస్తే

మరో పోరాటం

- 11న సోంపేట భూముల సందర్శన
- మోడీ పాలనలో ప్రజాస్వామ్యం ఖూని
- మోడీకి ప్రతిపక్ష నాయకుడిగా ట్రంప్
- సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ

విశాలాంధ్ర బ్యూరో-తిరుపతి

సంవత్సరానికి మూడు పంటలు పండుతున్న భూములను అప్పనంగా బడా బాబులకు అప్పగించాలని చూస్తే ఊరుకునేది లేదని సమరశీల పోరాటాలకు సిద్ధపడు తామని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ హెచ్చరించారు. తిరుపతి జిల్లా సిపిఐ ద్వితీయ మహాసభలు సూళ్లూరుపేటలో ఆదివారం ప్రారంభమయ్యాయి. జిల్లా కార్యదర్శి పి మురళి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన కె నారాయణ మాట్లాడుతూ సోంపేట భూములను రాష్ట్ర ప్రభుత్వం బడాబాబుల అప్పగిస్తే చూస్తూ ఊరుకోమని ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని,ఈనెల 11వ తేదీ తానే స్వయంగా ఆ భూములను సందర్శించి పోరాటాలకు రూపకల్పన చేస్తామని ఆయన పెర్కొన్నారు.

వివరాలు మెయిన్ లో

ప్రాణం తీసిన సరదా..

- డివి సత్రంలో ఘోర రోడ్డు ప్రమాదం
- అక్కడికక్కడే ఇద్దరు మృతి, మరొకరి పరిస్థితి విషమం

..మిగతా 3లో

వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్న మాజీ ఐఏఎస్ అధికారి

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం శ్రీ స్వామివారిని దర్శించుకున్న మాజీ ఐఏఎస్ అధికారి ఐ.వి.ఆర్ కృష్ణారావు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు తదితరులు ఉన్నారు.

6 నుండి తొండమాన్ పురం శ్రీ వేంకటేశ్వరస్వామివారి పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర-తిరుపతి: తొండమాన్ పురం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఆగస్టు 6 నుండి 9వ తేదీ వరకు పవిత్రోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. ఆగస్టు 6న సాయంత్రం 6 గంటలకు అంకురార్పరణంతో పవిత్రోత్సవాలు ప్రారంభమవుతాయి. ఇందులో భాగంగా ఆగస్టు 7న ఉదయం పవిత్ర ప్రతిష్ఠ, సాయంత్రం యాగశాలలో వైదిక కార్యక్రమాలు, ఆగస్టు 8న ఉదయం పవిత్ర సమర్పణ, సాయంత్రం చతుష్టానార్చన నిర్వహిస్తారు. ఆగస్టు 9న ఉదయం మహా పూర్ణాహుతి, పవిత్ర వితరణ, స్నపనతిరుమంజనం, చక్రస్నానంతో పవిత్రోత్సవాలు ముగుస్తాయి. అనంతరం సాయంత్రం ప్రాకార ఉత్సవం, ఆస్థానం చేపడతారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు.

6 నుండి కార్వేటినగరం వేణుగోపాలస్వామివారి తెప్పోత్సవాలు

విశాలాంధ్ర-తిరుపతి: కార్వేటినగరం రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో ఆగస్టు 6 నుండి 8వ తేదీ వరకు తెప్పోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. ఇందులో భాగంగా మొదటి రోజు ఆగస్టు 6న శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారు, ఆగస్టు 7, 8వ తేదీల్లో శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామివారు సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు తెప్పలపై విహరించి భక్తులకు దర్శనమిస్తారు. ఈ మూడు రోజుల పాటు ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 5 నుండి 6.30 గంటల వరకు తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక కరకంబాడి రోడ్డు మార్గంలోని వినాయక సాగర్ పార్క్ ఆవరణలో జరిగిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. సంకల్ప హాస్పిటల్ డాక్టర్ లావణ్య, వైద్య సిబ్బంది సోమేశ్వరరావులచే జనరల్ చెకప్, భార్గవి డెంటల్ హాస్పిటల్ డాక్టర్ భార్గవి,వైద్య సిబ్బందిచే దంత వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. సుమారు 200 మంది పైగా వాకర్సు ఈ వైద్య శిబిరంలో పాల్గొని ఉచితంగా వైద్య సేవలు పొందారు. వృద్ధాప్యంలో ఉన్న వ్యక్తులు తీసుకోవలసిన ఆహారపు అలవాట్లను గురించి డాక్టర్ లావణ్య, దంత సంబంధిత జాగ్రత్తల గురించి డాక్టర్ భార్గవి ఉదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సాంబశివారెడ్డి కృష్ణమూర్తి రామకృష్ణారెడ్డి చంద్రారెడ్డి రామమూర్తి రాజు వెంకట్ రాయల్ సాయి కృష్ణమరాజు చిట్టి బాబు బసవయ్య శివారెడ్డి సుకుమార్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

విచ్ఛిన్నమవుతున్న కుటుంబ వ్యవస్థ

విశాలాంధ్ర-చంద్రగిరి: కుటుంబ వ్యవస్థ ఇక నిలబడదు. అతి తొందరలోనే కుటుంబ వ్యవస్థ పూర్తిగా కూలిపోతుంది. ఈ రోజుల్లో ఎవ్వరూ కుటుంబం అంటే ఇష్ట పడటం లేదు. దౌర్భాగ్యకరమైన పరిస్థితి కుటుంబం అంటే ఇష్టం లేకున్నా ఏదో తూతూ మంత్రంగా ఇష్టం అన్నట్టు నటిస్తున్నారు. నిజానికి మనుష్యులు అంటేనే జనాలకు అసహ్యం పుడుతుంది, దగ్గరి వారు అంటే నచ్చడమే లేదు.

కుటుంబ వ్యవస్థ విచ్చిన్నం అవడానికి కొన్ని ప్రధానమైన కారణాలు :

- అతి తెలివి.
- చిన్న తప్పును కూడా భరించే శక్తి, సహనం లేవు.
- అందరూ సమానమే అనే వింత భావన పెరగటం (ప్రజాస్వామ్యం),
- పెద్దలూ, పిల్లలూ అందరూ కూర్చొని మాట్లాడుకొనక పోవడం.
- ఎంతసేపూ వినోద కార్యక్రమంలో మునిగి పోవడం. ఎక్కడో ఉన్న సినిమా నటులు, ఈరోజు ఉదయం ఏమి చేశారో చెప్ప గలుగుతున్నారు. కానీ, ఇంట్లోని వారు ఎప్పుడు ఏమి చేస్తున్నారో చెప్పలేని దుస్థితి వచ్చేసింది.
- చిన్నదానికీ అలిగి దగ్గరి వారికి కూడా దూరం జరుగు తున్నారు.
- ఎవరో ఒకరి నోటి దురుసుతనం కుటుంబం మొత్తం చిన్నాభిన్నం కావడానికి కారణం అవుతుంది.
- ఆర్థిక సమస్యల వల్ల ఇంటి పెద్దలు సరిగ్గా, దృఢంగా, బలంగా నిర్వహించలేక పోవడం కూడా ఒక కారణం.
- ఇంట్లో భార్యా భర్తలు (తల్లి దండ్రులు) చీటికి మాటికి తగాదా పడుతూ ఉంటే ఇంటిల్లి పాది ఏదో దిగులుతో ఉంటున్నారు. అన్ని కుటుంబాల్లో గొడవలు, కొట్లాటలు చూసి కుటుంబం అంటే జడుసు కుంటున్నారు. అన్యోన్యంగా, ప్రేమతో, అవగాహనతో ఉన్న కుటుంబాలు కనబడక పోవడంతో ఆ వ్యవస్థపై నమ్మకం పోయింది. అందుకే యువత పెళ్ళిళ్ళు చేసుకోవడం లేదు. 31 దాటినా పెళ్లి ముచ్చట ఎత్తడమే లేదు. గత 30, 40 ఏళ్ళల్లో మనస్పర్థలు, గొడవలతో విసిగి వేసారిన జనం అలాంటివ్యవస్థ వద్దు బాబోయ్ అని తమ పిల్లలకు నేరుగానే చెబుతున్నారు.
- ఆర్థిక అవసరాలు, వ్యత్యాసాలు, పోల్చుకోవడం తదితర కారణాల వల్ల కూడా కుటుంబ వ్యవస్థ నిలబడ లేకుండా పోతుంది.
- మనుష్యులు అంటేనే విలువ లేదు. మనిషికి మరో మనిషి అంటే విసుకు వచ్చేసింది. అధిక జనాభా, సుఖ లాలస, సుఖాలకు అడ్డు వచ్చిన వారిని అంతమొందించే తెంపరితనం కూడా వచ్చింది.
- మధ్య వర్తిత్వం వహించే పెద్దలు లేకుండా అయ్యారు. దీంతో ఎవ్వరిష్టం వారిదే అయ్యింది.
- కుటుంబ నిర్వహణ ఒక కళ. ఆ కళ అందరికీ లేకపోవడం వల్ల కూడా వ్యవస్థ అతలా కుతలం కావడానికి కారణం అవుతుంది.
- మానవ ప్రవర్తనపై కనీస అవగాహన లేని దుస్థితి వచ్చింది. మొరటుగా ప్రవర్తిస్తున్నారు. నేను నాభార్య/భర్త అనే సిద్ధాంతం పోయి "నేనే నేను" "నేను నేనే" అనే సిద్ధాంతం వచ్చింది. పిల్లలకు పెళ్లి కాగానే వేరుపడేయటం ఆచారమైనది. ఇంట్లో ఉంచు కోవాలంటే భయ పడుతున్నారు. అంత్య నిష్టూరం కన్నా ఆది నిష్టూరం మేలు అంటున్నారు. కుటుంబ విలువలు, కట్టు బాట్లు ఇక ఉండవు. ఎవ్వడిష్టం వాడిదే అయ్యే రోజులు అప్పుడే వచ్చినవి. అన్నాదమ్ములు, అన్నా చెల్లెళ్ల, అక్కా తమ్ముళ్ళ, భార్యా భర్తల మధ్య బలమైన బంధాలు ఇప్పుడు లేనే లేవు. సమస్త మానవ సంబంధాల కథ కంచికి చేరుతున్నారు. ప్రస్తుతం నడుస్తుందంతా ఒక నాటకం. ఒక జగన్నాటకం. ఈ నాటకం కూడా ఇంకొన్నాళ్ళకి పూర్తిగా ఉండకుండా పోతుంది. ఇంకా పచ్చిగా అవుతారు.
- సామాజిక మాధ్యమాల పైన ఉన్నటువంటి సంబంధ బాంధవ్యాలే తమకి నిజమైనవి అని అపోహలో బతుకుతున్న జనం. ఎవరైనా చనిపోతే ఒక ఆకర్షణీయమైన సందేశం లేదా (రిప్) ఆత్మకు శాంతి కలుగును గాక అని పెట్టి అంతటితో వదిలేస్తున్నారు. మోయడానికి కూడా నలుగురు వచ్చే పరిస్థితి ఉండదు. దీనికి అందరూ, అన్నీ కారణములే. ఉన్నవారంతా అటు ఇటు గానీ వింత జాతి. ఇది ఇంతే. అది అంతే. ఎవ్వరూ ఏమీ చేయ లేరు. ఇదంతా ఊరకే అనుకోవడం తప్ప ఏమీ చేయలేము. అరణ్య రోదన మాత్రమే.

సురుటుపల్లి ఆలయంలో కోనేటి నిర్మాణానికి నేడు శ్రీకారం

ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగ భూమి పూజ

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి ఆలయ కోనేటి నిర్మాణానికి ఎట్టకేలకు మోక్షం లభించింది. కంచి కామకోటి పీఠాధిపతి శ్రీవిజయేంద్ర సరస్వతిస్వామి కృపా కటాక్షలతో ఆలయ ప్రాంగణంలో కోనేటి నిర్మాణానికి సోమవారం ఉదయం 9 గంటల పైన 10:30 లోపల సుముహూర్తాన స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా భూమిపూజ జరగనుంది. ఇందుకు సంబంధించి పనులు దాదాపు పూర్తి కావస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆలయ కార్యనిర్వహణ అధికారిని లత పర్యవేక్షణలో ప్రధాన ప్రవేశ ద్వారం పక్కన భూమిపూజ జరిగే చోటు వద్ద ప్రత్యేకంగా చలువ పందిళ్ళు వేయడంతోపాటు హెూమం నిర్వహించడానికి ప్రత్యేకంగా చలువ పందిళ్ళు ఏర్పాటు చేయడం జరిగింది.భూమి పూజకు అవసరమైన పూజ ద్రవ్యాలను ప్రధాన ఆలయ అర్చకులు కార్తికేసన్ ఆధ్వర్యంలో అర్చకులు రుద్రమూర్తి శర్మ సిద్ధం చేయడం జరిగింది.కాగా కంచి కామకోటి పీఠాధిపతి తరపున చెన్నైకి చెందిన దాతలు కోనేటి నిర్మాణ పనులను చేపట్టనున్నారు.దాదాపు 70 లక్షల రూపాయల అంచనా వ్యయంతో కోనేటి నిర్మాణ పనులను పూర్తి చేయాల్సి ఉందని ఈ సందర్భంగా ఆలయ ఈవో లత పేర్కొన్నారు.ఆలయ కోనేటి నిర్మాణానికి సంబంధించి కంచికామకోటి పీఠం నుంచి వచ్చిన రుత్వికులు బృందం భూమిపూజ కార్యక్రమాలను శాస్త్రోత్తంగా నిర్వహించనున్నారు. అనంతరం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా కోనేటి నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలంలో ఈశాన్య భాగంలో భూమిపూజ జరగనుంది.గతంలో ఆలయ కోనేటి నిర్మాణానికి ఆలయ ప్రాంగణంలోని ఈశాన్య భాగంలో రెండుసార్లు భూమి పూజ నిర్వహించి ప్రారంభించిన పనులు పూర్తికాకుండానే అసంపూర్తిగా నిలిచిపోయింది.ఈ నేపథ్యంలో గత సంవత్సరం దేవాదాయ శాఖకు సంబంధించిన స్థపతి ఆలయాన్ని సందర్శించి కోనేటి నిర్మాణ పనులు పూర్తికాకపోవడంపై ఆరా తీశారు.పైగా వాస్తుకు విరుద్ధంగా ఉండటం వల్ల పూడ్చివేయాలని ఆదేశించారు. దీంతో ఈశాన్య భాగంలో తవ్విన గొయ్యిని మట్టితో నింపి పూడ్చి వేయడం జరిగింది. కోనేటి నిర్మాణాన్ని ఆలయ ప్రధాన ప్రవేశ ద్వారం పక్కనే చేపట్టాలని స్థపతి సూచించారు. ఈ నేపథ్యంలో తాజాగా కంచి కామకోటి పీఠాధిపతి శ్రీవిజయేంద్ర సరస్వతి స్వామి కృపా కటాక్షలతో ఎట్టకేలకు ఆలయ పుష్కరిణి పనులకు శ్రీకారం చుట్టనున్నారు.

చంద్రబాబు మోసాలను ప్రతి ఇంటికి తీసుకెళ్దాం

టి.రాకేష్ కిరణ్ ఆధ్వర్యంలో బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-పుత్తూరు: ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఇంటింటికీ తీసుకువెళ్లి, ప్రజలను చైతన్యపరచాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రియాశీలక కార్యదర్శి టి.రాకేష్ కిరణ్ పిలుపునిచ్చారు శనివారం నారాయణ వనం మండల వెతల తడుకు గ్రామ పంచాయతీ పరిధిలోని వైయస్సార్సీపి శ్రేణులకు"బాబు షూరిటీ మోసం గ్యారెంటీ" రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాకేష్ కిరణ్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో చంద్రబాబు, పవన్ కల్యాణ్ సంయుక్తంగా బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ పేరిట ప్రమాణ పత్రాలు పంపిణీ చేశారన్నారు. సాధ్యం కాని హామీలిచ్చిన చంద్రబాబు ఐదు కోట్ల మంది ప్రజలను సామూహికంగా మోసం చేశారని చెప్పారు. అధికారం చేపట్టి 13 నెలలవుతున్నా, తూతూమంత్రంగా ఒక్క గ్యాస్ సిలిండర్, అరకొరగా తల్లికి వందనం మినహా చేసిందేమీ లేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి అన్నా దొరై ఎంపీపీ దివాకర్ రెడ్డి ,పార్టీ కన్వీనర్ సొరకాయలు, అన్నా దొరై, సాయి రవి, మంజునాథ్, గోవింద్ స్వామి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీచర్స్ క్రికెట్ లీగ్ సన్నాహక సమావేశం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 6వ టీచర్స్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ సన్నాహక సమావేశం శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు నిర్వహించారు. కార్యక్రమానికి సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్ర శేఖర్, అధ్యక్షత వహించారు. తిరుపతి, నెల్లూరు జిల్లాల నుండి 20 మండలాల జట్ల బాధ్యులు పాల్గొన్నారు. ఆగస్టు 31 నుండి సెప్టెంబర్ 3 వరకు నిర్వహించు టోర్నమెంట్‌కు సంబంధించిన విధివిధానాలను సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరములు నుండి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి టీచర్స్ క్రికెట్ లీగ్ ఈ సంవత్సరము కూడా ఉన్నతమైన ప్రణాళికలతో మెరుగైన నిర్వహణ బాధ్యతలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.డి.కరీముల్లా ఖాన్, మురళి సింగ్, షేక్ బాబర్, ప్రిన్సిపల్ శ్రీనివాసులు, సీనియర్ క్రీడాకారులు ముని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగు యువత నాయకులు, మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా స్నేహితుల దినోత్సవం జరిగింది. తన స్నేహితులతో కలిసి ఆయన కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఆయన మాట్లాడుతూ స్నేహం యొక్క మాధుర్యం గురించి వివరించారు. అందరితో కలిసి ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో వంకాయల సిద్ధులయ్య, బాలాజీ రెడ్డి, వినయ్, ఖాదర్, సాయి నాయుడు, రమణ, సుజిత్ కుమార్ రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని చదువుకు చేయూత

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని డి.ఎస్.ఆర్ కమ్యూనిటీ హాల్ నందు లయన్స్ క్లబ్ ఆఫ్ గూడూరు వై.జే.పి, గూడూరు టౌన్ క్లబ్, వెస్ట్ క్లబ్ సేవ కార్యక్రమాలలో భాగంగా మాజీ అధ్యక్షులు మురళి రాజు దాతృత్వంతో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న పేద విద్యార్థినికి కాలేజీ ఫీజు కోసం పది వేల రూపాయలను డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ ఆర్.వి.రావు చేతులు మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్.వి.రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. యువత సేవా కార్యక్రమాల పై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ క్లబ్ అధ్యక్షులు జయ చంద్ర రెడ్డి, వై.జె.పి. క్లబ్ సెక్రటరీ. మురళి కృష్ణ, ట్రెజరర్ గోపి నాథ్ రెడ్డి వినోద్ కుమార్, కావేరి పాల్గొన్నారు.

తుడా చైర్మన్‌కు సన్మానం

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శ్రీహరి రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. నిజాయితీపరుడు, దయ, దానగుణం కలిగిన దివాకర్ రెడ్డి తుడా చైర్మన్‌గా రావడం సంతోషంగా ఉందన్నారు. ఆయన హయాంలో ఆధ్యాత్మిక నగరమైన తిరుపతి మరింత అభివృద్ధిని, శోభన సంతరించుకుంటుందని ఆకాంక్షించారు.

ప్రాణం తీసిన సరదా...

డివి సత్రంలో ఘోర రోడ్డు ప్రమాదం

అక్కడికక్కడే ఇద్దరు మృతి, మరొకరి పరిస్థితి విషమం

విశాలాంధ్ర-దొరవారిసత్రం: సరదాగా అటు వెళ్లి వద్దాం రా మామ అంటూ మోటార్ సైకిల్ పై వెళ్తూ ప్రమాదవశాత్తు లారీ ఢీకొని తిరుగురాని లోకానికి చేరారు. అల్లారి ముద్దుగా పెంచిన కన్న తల్లిదండ్రులు వారి కన్న బిడ్డల మృతదేహాల చూడగానే స్పృహ తప్పి కుప్పకూలారు. తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం అక్కరపాక గ్రామ సమీపంలోని బిపిసిఎల్ పెట్రోల్ బంకు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలు చోటుచేసుకున్నాయి. పోలీసులు వివరాల మేరకు నాయుడుపేట మండలం పుదురు గ్రామానికి చెందిన ఎల్లంపాటి భాను ప్రసాదు(23), మూడునూరు గణేషు (17), బట్ట అనీల్ మోటార్ సైకిల్ లో పుదురు నుండి వరదయ్యపాలెం సమీపంలోని బత్తల వరం సమీపంలో ఉన్న వాటర్ ఫాల్స్ వద్దకు సరదాగా గడపటకు వెళు తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో భవాని ప్రసాద్, గణేషు లు అక్కడికక్కడే మృతి చెందారు. బట్ట అనిల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అనిల్ ను టోల్ ప్లాజా అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కొరకు తిరుపతి లోని ఓ ప్రైవేట్ హాస్పిటలకి తరలించారు. మృతి దేహాలను పంచనామ నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. అనంతరం ఎస్సై అజయ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతి చెందిన భవాని ప్రసాద్ తమిళనాడులో ఇంజనీరింగ్ చదువుతున్నాడు. గణేష్ నాయుడుపేటలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు.

అధికార అండతో దాడులు చేస్తే తిప్పికొడతాం

చిత్తూరు నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ విజయానందరెడ్డి హెచ్చరిక

విశాలాంధ్ర-చిత్తూరు: కూటమి ప్రభుత్వం అధికార బలముతో దాడులు చేస్తే, ప్రతిదాడులు చేసి తిప్పికొడతామని చిత్తూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎంసి విజయానందరెడ్డి హెచ్చరించారు. ఆదివారం చిత్తూరు నగరంలోని తోటపాల్యంలో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 40 వ డివిజన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శరవణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయానందరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు అమలుకునోచుకొని హామీ ఇచ్చి చంద్రబాబు అధికారంలోకి వచ్చారన్నారు. బాబు ష్యూరిటీ - జాబ్ గ్యారెంటీ అనే నినాదంతో రాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువతను పెద్ద ఎత్తున మోసం చేశారని ఆరోపించారు. ఉద్యోగాల భర్తీ చేయకపోగా, కనీసం ఇస్తామన్న నిరుద్యోగ భృతి సైతం మంజూరు చేయకపోవడం శోచనీయమన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి సర్కార్ ప్రజా సమస్యల పరిష్కారాన్ని పక్కన బెట్టి, ప్రతిపక్ష వైకాపా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలపై దాడులు చేయడం, అక్రమ కేసులు బనాయించడంపైనే ప్రత్యేక దృష్టి సారిస్తోందని విమర్శించారు. అందులో భాగంగానే ఇటీవల జగన్ బంగారుపాలెం పర్యటన, చిత్తూరు నగరంలో జరిగిన తన జన్మదిన వేడుకల్లో వైకాపా నాయకులపై పోలీసుల సహకారంతో అక్రమ కేసులను బనాయించి రిమాండ్ కు పంపారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే కూటమి సర్కారుకు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులను ప్రజలను నిలదీయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కూటమి సర్కార్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, దీన్ని తమ పార్టీకి అనుకూలంగా మలచుకునేందుకు ప్రతి ఒక్క వైకాపా నాయకుడు, కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా బీసీ నేత జ్ఞానజగదీష్, చిత్తూరు నగర వైకాపా అధ్యక్షుడు కేపీ శ్రీధర్, పలువురు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-తిరుపతి: ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఎఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆగస్టు 4వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేసేవారు 0877-2227208కి కాల్ చేసి మాట్లాడ వచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు.

తుడా చైర్మన్‌ను సత్కరించిన అవిలాల టిడిపి నాయకులు...

విశాలాంధ్ర-తిరుపతి: తుడా చైర్మన్, టీటీడీ బోర్డు సభ్యులు, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, డాలర్స్ గ్రూప్ అధినేత డాలర్స్ దివాకర్ రెడ్డి ని తిరుపతి రూరల్ అవిలాల గ్రామపంచాయితీకి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు శివ ప్రసాద్ రాయల్, ముని, బాలాజీ, భాస్కర్, మునిస్వామి, ప్రసన్న తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు డాలర్స్ దివాకర్ రెడ్డిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ మా శ్రేయోభిలాషి దివాకర్ రెడ్డి తుడా చైర్మన్‌గా రావడం సంతోషంగా ఉందన్నారు. యువకుడు, ఉత్సాహవంతుడు నిజాయితీ పరుడైన దివాకర్ రెడ్డి హయాంలో తిరుపతి నగరం మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు.

ఘనంగా రామకృష్ణ మిషన్ దశమ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి రామకృష్ణ మిషన్ ఆశ్రమ దశమ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. తిరుపతి ఆశ్రమ కార్యదర్శి సుకృతానంద జీ, నెల్లూరు ఆశ్రమ కార్యదర్శి హృదానందజీ, తెలుగు భాషోద్యమ సమితి అధ్యక్షులు గంగవరం శ్రీదేవి జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. తరువాత స్వామీజీలు వేద మంత్ర పఠనం చేశారు. స్వామి సుకృతానందజీ మాట్లాడుతూ అందరికి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ఇవ్వడానికి రామకృష్ణ మిషన్ స్థాపించబడిందని అన్నారు. తిరుపతి విభాగం 1995లో స్థాపించామని, ఇక్కడ సేవా కార్యక్రమాలు చేపట్టడానికి వెంకటేశ్వర స్వామి అవకాశం ఇచ్చారని అన్నారు. శరీరం శాశ్వతం కాదని, ఆత్మ శాశ్వతమని, అందరం పరబ్రహ్మ నుంచే వచ్చామని, మళ్లీ అక్కడికే వెళతామని వివరించారు. భగవన్నామ స్మరణ చేయాలని శారదా మాత చెప్పారని గుర్తు చేశారు. ఇంకా భక్తులకు శారదా మాత ఆధ్యాత్మిక సూచనలు అనే అంశంపై ప్రసంగించారు. స్వామి హృదానందజీ గృహస్థ భక్తులకు శ్రీ రామకృష్ణ ఉపదేశం గురించి మాట్లాడుతూ మనస్సు భగవంతుని మీద నిలవాలంటే సత్సంగమం, సదసద్విచారం, ఏకాంతవాసం, మామనస్య మాధ్యచ లాంటి వాటి వల్ల సాధ్యమని చెబుతూ వాటి గురించి వివాయించారు. తరువాత గంగవరం శ్రీదేవి జగన్మాత భక్తాగ్రేసరుడు స్వామి వివేకానంద అని తెలిపే పలు అంశాల గురుంచి చెప్పారు. తమిళనాడు రాణిపేట కు చెందిన పారిశ్రామికవేత్త పక్యాల భాస్కర రావు రామకృష్ణ మిషన్ చేసే శివజ్ఞానే జీవ సేవ అనే అంశంపై ప్రసంగించారు. ఇటీవల రామకృష్ణ మిషన్ చేపట్టిన స్కిల్ డేవేలప్మెంట్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వారికి స్వామీజీలు సర్టిఫికెట్లు బహూకరించారు.

రికార్డులు లేని వాహనాలు స్వాధీనం

- సీఐ తిమ్మయ్య

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు సిఐ తిమ్మయ్య పేర్కొన్నారు. మండలంలోని కల్లివెట్టు గ్రామంలో ఆదివారం కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానితుల కదలికలపై ఆరాదీశారు. రికార్డులు సక్రమంగా లేని 17 ద్విచక్ర వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై విశ్వనాథ నాయుడు, పోలీస్ సిబ్బంది, ప్రభాకర్, అనిల్ కుమార్, రమేష్, ప్రత్యేక దళాలు పాల్గొన్నారు.

ఈ రోడ్డును బాగు చేయండి సారూ..

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి

ఎమ్మెల్యేగా బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. పలు గ్రామాల్లో కూడా రహదారులు కూడా బాగుపడ్డాయి. అయితే శ్రీకాళహస్తి పట్టణశివారు ఏఎం పుత్తూరు నుంచి వయా ముచ్చువోలు వెంకటగిరి వెళ్లే మార్గం మాత్రం కొద్ది దూరం రోడ్డు గుంతల మయంగా మారింది. ఏఎంపుత్తూరు నుంచి దొమ్మరపాళెం వరకు ఉన్న రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో తరచూ ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ద్విచక్ర వాహనదారులు అయితే పెద్ద పెద్ద గుంటలు ఏర్పడడంతో గుంతలను తప్పించబోయి అదుపు తప్పి పడి పోతుండటంతో గాయాల పాలవుతున్నారు. మిగిలిన మార్గంలో మాత్రం దొమ్మర పాలెం నుండి ముచ్చువోలు మీదగా పల్లంపేట వరకు ఆర్‌అండ్‌బీ అధికారులు రోడ్డు విస్తరించి తారురోడ్డును వేశారు. ఈ ఒక్క ప్రాంతంలోనే వదిలేశారు. దీంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇక రాత్రి వేళల్లో ఈ మార్గంలో వీధి దీపాలు లేకపోవడంతో ఎక్కడ గుంత ఉందో.. ఎక్కడ రోడ్డు ఉందో తెలియని పరిస్థితిలో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి రోడ్డును విస్తరించి బాగు చేసి ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

ముక్కంటి అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి కాకినాడ జిల్లా చేబ్రోలుకు చెందిన వంశీ రామకృష్ణ అనే భక్తుడు ఆదివారం రూ.51,116లు విరాళంగా అందించారు. ఆలయ ఏఈవో మోహన్ ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు.

విఆర్ కండ్రిగ వంతెన నిర్మాణానికి మోక్షం ఎప్పుడో?

విశాలాంధ్ర-సత్యవేడు: మండలంలోని వెంకటరాజుల కండ్రిక గ్రామానికి సమీపంలో దెబ్బతిన్నాయి. వంతెనను పునర్నిర్మించడానికి అవసరమైన నిధులను మంజూరు చేయించడంలో సంబంధిత ప్రజాప్రతినిధులు చొరవ చూపడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా సత్యవేడు టు ఊతుకోట ప్రధాన రోడ్డు మార్గంలో విఆర్ కండ్రిగ గ్రామం వద్ద కొన్నేళ్ల క్రితం తూములతో మినీ బ్రిడ్జిని నిర్మించారు. వర్షాలకు రాజగుంట (ఏఎం పురం) చెరువు నిండితే కలుజల ద్వారా నీళ్లు ఈ మినీ వంతెన గుండా ప్రవహించి మదనంబేడు చెరువులో కలుస్తుంది. అయితే మూడేళ్ల క్రితం అప్పట్లో కుండపోతగా కురిసిన వర్షాలకు మినీవంతెనకు ఏర్పాటు చేసిన తూములన్నీ దెబ్బతిని వర్షపు నీటి ఉధృతిలో కొట్టుకుపోయాయి. అప్పట్లో వాహన రాకపోకలు కూడా స్తంభించిపోయాయి. అనంతరం ఎమ్మెల్యే ఆదిమూలం దృష్టి సారించడంతో దీనిపై రోడ్లు భవనాల శాఖ అధికారులు స్పందించి తాత్కాలికంగా తూములో ఏర్పాటు చేసి ఇసుక సంచులు,గ్రావల్తో పటిష్టం చేయడంతో వాహన రాకపోకలు యధావిధిగా కొనసాగుతున్నాయి. అయితే ఇప్పుడు కూడా వర్షాలు భారీ స్థాయిలో పడ్డప్పుడు తూములకు ఏర్పాటు చేసిన గ్రావెల్, ఇసుక సంచులు కొట్టుకుపోయే ప్రమాదం పొంచి ఉందనుటలో సందేహం లేదు.అయితే గత మూడేళ్లుగా ఇలాగే కొనసాగుతున్న ఇక్కడ కొత్త వంతెన నిర్మాణానికి ఇటు అధికారులు, అటు ప్రజాప్రతినిధులు దృష్టి సారించకపోవడం శోచనీయమని వాహనదారులు వ్యాఖ్యానిస్తున్నారు. పైగా విఆర్ కండ్రిగ మినీ వంతెన నిర్మాణానికి మోక్షం ఎప్పుడు అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా దీనిపై ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారి స్పందించి విఆర్ కండ్రిగ వద్ద దెబ్బతిన్న మినీ వంతెనను పునర్నిర్మించడానికి చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు.

తిరునాళ్లలో నక్కలోళ్లకు స్థలం కేటాయించాలి

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు పట్టణంలో జరుగుతున్న శ్రీదౌప దీదేవి సమేత శ్రీధ ర్మరాజుల స్వామి ఆలయ తిరునాళ్లలో చిన్న పాటి అంగళ్లు పెట్టు కోవడానికి తమకు స్థలం చూపా లని నక్కలోళ్లు కోరుతున్నారు. ఏటా తాము ఇక్కడ అంగళ్లు ఏర్పాటు. చేసుకొని పొట్టపోసు కోవడం జరుగుతోందని, ఈ సంవత్సరం మాత్రం తమకు ఎక్కడా స్థలం చూపకపో వడం అన్యాయం అంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏటా ఆ లయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా తోపును వేలం వేసి తాత్కాలిక అంగళ్ల నిర్వహణకు అనుమతించడం ఆనవాయితీ అందులో భాగంగానే ఈఏడు తోపులో రంగుల రాట్నాలతో పాటు, వివిధ అంగళు ఏర్పాటు అవుతున్నాయి. అదేవిధంగా ప్రతిఏటా తోపులో ఎక్కడో ఒకచోట నక్కలోళ్లు చిన్న చిన్న అంగళ్లు ఏర్పాటు చేసుకొని నల్లపూసలు, దువ్వెనలు అమ్ముకొని నాలుగు డబ్బులు సంపాదించుకొంటారు. అయితే ఈఏడు తిరునాళ్ల సందర్భంగా ఏటా తాము అంగళ్లు పెట్టుకొనే చోట ఇతరులకు స్థలం కేటాయించడంతో తమ బ్రతుకు పోయిందని నక్కలోళ్లు కన్నీళ్లు పెట్టుకొంటున్నారు. వాస్తవంగా పది నక్కలోళ్ల కుటుంబాలు ఇదే తోపులో ఏళ్ల తరబడి నివసిస్తున్నాయి. ఏడాది పొడవునా రోడ్డు పక్కల్లో అక్కడక్కడ చిన్నపాటి అంగళ్లు పె ట్టుకొని కొందరు. ఊరూరా తిరుగుతూ పూ సలు అమ్ముకొంటూ మరి కొందరూ జీవిస్తున్నారు. గత కొన్నేళ్లుగా వీరందరూ తిరునాళ్లలో అక్కడక్కడా చిన్నిపాటి అంగళ్లు పెట్టుకోవడం జరుగుతోంది. ఈ ఏడు వారికి స్థలం కేటాయించకపోవడంతో వాడు తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

అద్భుతం మహాద్భుతం పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవం

- వయసు మీరిన మనమందరం ఆరోగ్య సూత్రాలను పాటించి క్షేమంగా ఉండాలి

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి ప్రభుత్వ పాఠశాలలో 1974-75వ సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థులు 50 సంవత్సరాలు పూర్తి కావడంతో ఆదివారం తమ తోటి విద్యార్థి, అసోసియేషన్ అధ్యక్షులు నాగయ్య గారి పల్లికి చెందిన సంద్ర సిద్దయ్య గార్డెన్ లో స్వర్ణోత్సవ వేడుకలు రిసార్ట్స్ ను తలపించే విధంగా శ్రీ వారి పాదాల చెంత వనభోజనం ఘనంగా ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి చదివిన తమ కందరికీ 65సంవత్సరాలు పూర్తి కావస్తున్న నేపథ్యంలో తోటి సహచరులందరూ ఆరోగ్య సూత్రాలను పాటించి సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. తమతో పాటు విద్యనభ్యసించి మరణించిన సహచరులకు ముందుగా కొద్దిసేపు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మోహన్ రెడ్డి అధ్యక్షతన ఈ స్వర్ణోత్సవ కార్యక్రమం జరిగింది. అధ్యక్షులు సంద్ర సిద్దయ్య నాయుడు, ఉపాధ్యక్షులు చంద్రబాబు నాయుడు, అప్పయ్య శాస్త్రి, కార్యదర్శి పార్లపల్లి పరందామరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ స్వర్ణోత్సవ కార్యక్రమంలో సహచర పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమతో పాటు విద్యనభ్యసించిన పేద సహచరులకు తమ వంతు సహాయ సహకారాలను అందించాలని అలాగే సమాజానికి తమ వంతు సేవా కార్యక్రమాలను నిర్వహించాలని తీర్మానించారు. ఆదివారం ఫ్రెండ్షిప్ డే కావడంతో ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అప్పుడప్పుడు పూర్వ విద్యార్థులైన తామందరం కలిసి మాట్లాడుకుంటే డాక్టర్తో అవసరం లేదని ఆకాంక్షించారు. వయసు మీరడంతో దుర లవాట్లుకు దూరంగా ఉండి అవసాన దశలో కుటుంబ సభ్యులకు భారం కాకుండా ఉండేందుకు ప్రయత్నించాలన్నారు. వారి వారికి తెలిసిన ఆరోగ్య సూత్రాలపై మిత్రులకు అవగాహన కల్పించారు. పదవీ విరమణ పొంది వివిధ ప్రాంతాలలో స్థిర పడిన వారు కూడా ఈ స్వర్ణోత్సవ కార్యక్రమాలకు హాజరై పాలుపంచుకోవటం చాలా సంతోషదాయకమని సహచర మిత్రులు అభినందనలు తెలిపారు. సహచరులందరూ ఆనందోత్సవాల మధ్య కేకు కట్ చేసి తోటి మిత్రులకు పంచిపెట్టారు. తమ బ్యాచ్ విద్యార్థుల శుభ అశుభ కార్యక్రమాల వివరాలు ను తెలియపరిస్తే అందుబాటులో ఉన్న సహచర మిత్రులందరూ పాలుపంచుకోవాలని కోరారు. 2016 వ సంవత్సరం ప్రారంభించిన ఈ అసోసియేషన్ లోని సభ్యుల స్థానంలో నూతన సభ్యులను కమిటీకి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదిత్య మిచ్చిన సంద్ర సిద్దయ్య నాయుడుకు, భోజన వసతి కల్పించిన నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీలో డివిజనల్ మేనేజర్ గా పదవీ విరమణ పొందిన చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మిత్రులందరికీ గతంలో స్నేహితులతో గడిపిన అనుభవాలను గుర్తు చేసుకొన్న సందర్భంలో ఓ సభ్యుడు మాట్లాడుతూ తమ ఉపాధ్యాయుడు ఓ విద్యార్థిని భారతంలో ఓ పాత్ర గురించి మాట్లాడమనగా ఇడ్లీ పాత్ర గురించి మాట్లాడిన సంఘటన గుర్తు చేసి సభ్యులందరిని నవ్వించడం జరిగింది. ఈ సందర్భంగా చెన్నై నుండి వచ్చిన పిచ్చుండ్రి పట్టుదండలతో సహచరులను సన్మానించారు.తమతో పాటు చదువుకొని ఉన్నత స్థానంలో ఉంటున్న వారు తమ సంబంధీకులకు ఉద్యోగ అవకాశాలను కల్పించటం ఇతరిత్రా సహాయాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో 1974-75 వ సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థులు పాలు పంచుకున్నారు.

పిడికిలెత్తి.. నినదించి..

- ఎరుపెక్కిన సూళ్లూరుపేట

భారత కమ్యూనిస్టు పార్టీ తిరుపతి జిల్లా రెండవ మహాసభలు సూళ్లూరుపేట పట్టణంలో ఘనంగా ప్రారంభం అయ్యాయి. మూడు రోజులపాటు జరగనున్న మహాసభలకు సూళ్లూరుపేట వేదికగా మారింది. మహాసభల సందర్భంగా పట్టణంలోని ప్రధాన కూడళ్ళు అరుణారుణ పథకాలతో ఎరుపుమయం అయింది. తొలిరోజు జీఎన్‌టి రోడ్డు నుండి బజారు వీధి మీదగా ఆర్టీసీ బస్టాండ్ వరకు నిర్వహించిన మహా ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. రెడ్ షర్ట్ వాలంటీర్లు పార్టీ పథకాలను చేతబోని కవాతు నిర్వహించారు. మహిళలు ఎరుపు చీరలు ధరించి ర్యాలీలో అగ్రభాగాన గెలిచారు. బ్యాండ్ మేళం, కోలాట కళాకారులు, డప్పు నృత్యాలు చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కార్యకర్తలు చేసిన నినాదాలు పట్టణ పుర ప్రజలను ఆలోచింపజేశాయి. ర్యాలీలో ముందు భాగాన సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు, శివారెడ్డి, జయలక్ష్మి, జిల్లా కార్యదర్శి మురళి, మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి తదితరులు నిలిచారు. బహిరంగ సభ వేదిక వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి డాక్టర్ కే నారాయణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బహిరంగ సభ వేదిక మీదికి అతిథులను జిల్లా కార్యవర్గ సభ్యులు సుధాకర్ రెడ్డి ఆహ్వానించారు. రాష్ట్రంలో కేంద్రంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితులను సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ వివరించారు. మహాసభలలో చర్చించాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణ పై సూచనలు చేశారు. జిల్లాలో ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి తీర్మానాలు రూపొందించి భవిష్యత్తు పోరాట కార్యాచరణ రూపొందించాలని కోరారు. ఈ సందర్భంగా బహిరంగ సభ వేదికపై ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, ఎస్ గుర్రప్ప, జె నాగరాజు, చారులత, హరి, నాగభూషణం డప్పుసూరి సుమన్ ఫ్లూట్ సుబ్బు నాగభూషణం తదితరులు ఆలపించిన గేయాలు, చిన్నారులు చేసిన నృత్యాలు సభికులను ఆకట్టుకున్నాయి.

సూళ్లూరు పేటలో కమ్యూనిస్టులు కదం తొక్కారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ అగ్రనేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లాలో పేదలు, కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, మహిళల హక్కులపై సీపీఐ రాజీలేని పోరాటాలు చేస్తోంది.ఈ నేపథ్యంలో ఆదివారం సూళ్లూరు పేటలో సీపీఐ జిల్లా మహాసభలు నిర్వహించడంతో ప్రాధాన్యత చోటుచేసుకుంది. భవిష్యత్తు పోరాటాలకు శ్రీకారం చుట్టింది. ఈసభలో సీపీఐ కార్యకర్తలు ఉవ్వెత్తు కెరటంలా కదంతొక్కుతూ.. పదం పాడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై కార్యకర్తల నినాదాలు హోరెత్తాయి. అటు ర్యాలీ, ఇటు బహిరంగ సభ విజయవంతమయ్యింది. ప్రజానాట్యమండలి కార్యకర్తల విప్లవ గేయాలు సభికులను ఎంతగానే చైతన్యపరచాయి.

- విశాలాంధ్ర-తిరుపతి

యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు రైల్వే స్టేషన్ పరిధిలో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది రైల్వే జీఆర్ పోలీసుల వివరాల మేరకు... సైదాపురం మండలం తూర్పుపూండ్ల గ్రామానికి చెందిన పొట్టేళ్ల రాజ్ కుమార్(26) గ్రామంలో వ్యవసాయపనులు చేసుకుని జీవనం సాగిస్తుంటాడు. ఈ క్రమంలో ఆదివారం స్థానిక రైల్వేస్టేషన్లోని ఒకటో నంబరు ప్లాట్ ఫామ్ లోని న్యూజలపాయగురి నుంచి చెన్నై వైపుకు వెళుతున్న ఎక్స్ప్రెస్ రెలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో మృ తదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి రైల్వేజీఆర్ పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేసున్నారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు.

వేణుగోపాల్ రెడ్డి, నాగేశ్వరావు లకు సన్మానం

విశాలాంధ్ర-కార్వేటి నగరం: కార్వేటినగరం పంచాయతీకి చెందిన కోన సముద్ర వేణుగోపాల్ రెడ్డిని, అలాగే బాలయ్య పల్లె మండల విద్యాశాఖ అధికారిగా గాజుల నాగేశ్వరరావు నియమితులవ్వడంతో వారిని కార్వేటి నగరం చెందిన ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరిన్ని పదవులు అలంకరించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మర్రి శేఖర్, ఉపాధ్యాయులు గోపీనాథ్, వెంకటేష్, మరి ముని రాజా, పయని, రిటైర్డ్ ఉపాధ్యాయులు మురహరి, దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

శాఖాహార విశిష్టతపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞాన ప్రసూనాంబ పిరమిడ్ ధ్యాన సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని ధర్మ రాజ స్వామి ఆలయం నుంచి శాకాహార ర్యాలీ నిర్వహించారు. ధర్మ రాజ స్వామి ఆలయం నుంచి కైలాసగిరి కాలనీ, ఆర్సీపీ స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శాకాహార విశిష్టత తెలిపే కరపత్రాలని పంపిణి చేశారు. వేదాలు, గ్రంధాలు, శాకాహార విశిష్టతను బోధిస్తున్నాయని శాకాహారంతోనే మనిషి ఆరోగ్యంగా జీవించవచ్చు నని తెలిపారు. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ ధ్యానులు పాల్గొన్నారు.

విబేధాలు వద్దు.. తొలి అడుగు ముద్దు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: అందరం కలిసి పార్టీ కోసం సమిష్టి కృషితో పార్టీలో విభేదాలు వద్దు తొలిఅడుగే ముద్దు అంటూ సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఆదివారం మండల పార్టీ అధ్యక్షుడు మావిళ్ళపల్లి సుధాకర్ నాయుడు అధ్యక్షతన పెల్లేటి వారి కండ్రిగ, ఆలత్తూరు, పుత్తేరి, వివిఎస్ పురం గ్రామాలలో కార్యక్రమం నిర్వహించారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన గడపగడపకు వెళ్లి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అందించిన సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలును అడిగి తెలుసుకున్నారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో వృద్ధులు మహిళలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ శ్రేణుల మధ్య కలతలు చోటుచేసుకొనివున్నాయి, వాటిని పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తున్నాను అన్నారు. పార్టీ సభ్యత్వం పొందిన నాయకులం గనుక మన మధ్య ఎలాంటి కలహాలు, విభేదాలు, వివాదాలు ఉండకుండా ఒక్క తాటిపై నడిపించడం కోసం సమిష్టి కృషితో ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు చేరువయ్యే లాగా పనిచేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో కన్నయ్య నాయుడు, రవి నాయుడు, భాస్కర్ యాదవ్, మధు నాయుడు, రొక్కం రమేష్, భూపయ్య, భద్రయ్య, చెంచు రామానాయుడు, తెలుగుదేశం మహిళా కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

వినాయక స్వామిని దర్శించుకున్న పి.సీ.సీ.ఎఫ్

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం. శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని ఆంధ్ర ప్రదేశ్ అటవీ శాఖ పి.సీ. సీ.ఎఫ్ యస్.యస్. శ్రీధర్ దర్శించుకున్నారు. వీరికి స్వాగ తం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు ఆలయ ఏఈఓ రవీంద్రబాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు తదితరులు ఉన్నారు.

టిడిపి నుండి వైకాపాకు వలసలు వెల్లువ

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని పందిళ్ళపల్లి గ్రామపంచా యతీలో నిర్వహిస్తున్న బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్ర మంలో శెట్టిపేట గ్రామ పంచాయతీకి చెందిన కుమార్ రాజు, ఆమినిగుంట గ్రామపంచాయతీ రమేష్ నాయుడు, హరి అనువారు తెలుగుదేశం పార్టీని వీడి వైకాపాలో చౌడేపల్లి వైకాపా మండలాధ్యక్షులు నాగభూషణం రెడ్డి, జడ్పీటీసి నడింపల్లి దామోదర్ రాజు ఆధ్వర్యంలో చేరడమైనది. వీరికి మండలనాయకులు పూలమాలతో సత్కరించారు.

గోశాల సంరక్షణకు 51 వేల రూపాయలు విరాళం

విశాలాంధ్ర-చౌడేపల్లి: ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయం నందు ఆదివారం సాధారణ రద్దీ ఆంధ్ర తమిళనాడు రాష్ట్రాల నుంచి 70 శాతం 30 శాతం కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకు న్నారు. శ్రావణ మాసంలో కూడా ఆదివారం కనుక సాధారణ రద్దీ వచ్చిన భక్తులకు ఆలయ ఈవో ఏకాంబరం తీర్థ ప్రసాదాలు త్రాగినీరు అందరికీ అందేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు కర్ణాటక రాష్ట్రానికి చెందిన అరుణ్ కుమార మౌనిక క్రిష్ణగిరి వారు గోశాల సంరక్షణకు 51 వేల రూపాయలు ఈవో చేతుల మీదుగా అందజేశారు. వారిని ఈవో శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అమ్మవారి దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాగితి గంగరాజు ఆలయ సిబ్బంది కృష్ణారెడ్డి సుధాకర్ రెడ్డి మంజు సూరి కిరణ్ తాతయ్య విజయ్ మునిరాజా ప్రకాష్ చంగల్ రాయలు దొరస్వామి గంగరాజు విజయ్ కుమార్ ప్రధాన అర్చకులు గంగిరెడ్డి కృష్ణప్ప సుధాకర్ దాము బాబు హరి ప్రసాద్ చంద్ర రాజన్న వశిష్ట వేద పండితులు గోవర్ధన్ భక్తాదులు పాల్గొన్నారు.

అతిగా మద్యం సేవించి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల సమీపంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. శ్రీకాళహస్తి 1వ పట్టణ సీఐ గోపి కథనం మేరకు పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల వద్ద ఓ వ్యక్తి మృతదేహం పడి ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. ఇతను పట్టణంలోని సన్నిధివీధిలోని ఓ హెూటల్లో క్లీనింగ్బాయిగా పనిచేస్తుంటాడని ఇతని పేరు మురళి(25) అని గుర్తించారు. ఇతను అతిగా మద్యం సేవిస్తూ ఎక్కడ పడితే అక్కడ పడిపోయేవాడని అందులోభాగంగానే రెండు రోజుల క్రితం అతిగా మద్యం సేవించాడు. దీంతో అతను మృతిచెందినట్లు గుర్తించారు. దీంతో శవాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రి మార్చ్యూరికి తరలించారు. కుటుంబసభ్యులను పోలీస్స్టేషన్ పిలిపించి కేసు ఇవ్వమని కోరగా అందుకు వారు నిరాకరించారు. తాము పేదవారమని ఎలాంటి కేసు అవసరం లేదన్నారు. పోస్టుమార్టం చేస్తే శవం వద్దని చెప్పడంతో శవాన్ని బంధువులకు అప్పగించారు. దీనిపై ఎలాంటి కేసు నమోదు కాలేదు.

యోగానంద రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన కరుణాకర్ రెడ్డి, మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - రామచంద్రాపురం: మండలంలోని నడవలూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి చిత్తూరు జిల్లా ప్రచార విభాగం వైస్ చైర్మన్ యోగానంద రెడ్డి కుటుంబ సభ్యులను వైఎస్ఆర్సిపి తిరుపతి జిల్లా ఇంచార్జ్ కరుణాకర్ రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త మోహిత్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. యోగానంద రెడ్డి మాతృమూర్తి ధనమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కరుణాకర్ రెడ్డి, మోహిత్ రెడ్డి నడవలూరు గ్రామానికి చేరుకుని ధనమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వారి వెంట జడ్పిటిసి ఢిల్లీ రాణి, వైఎస్ఆర్సిపి నాయకులు భానుకుమార్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మురగయ్య, గిరిధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

గుండెపోటుతో దుబాయ్ నాదముని మృతి

నివాళులర్పించిన ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం పూతలపట్టు మండలం గొడుగు చింత గ్రామానికి చెందిన దుబాయ్ నాదముని ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. నాదముని పెనుమూరులో చికెన్ సెంటర్ పెట్టుకుని కుటుంబాన్ని పోషించేవాడు. ఆదివారం ఉదయం చికెన్ సెంటర్ వద్ద గుండెపోటు రావడంతో పెనుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళి మోహన్ స్వగ్రామం గొడుగుచింతకు వెళ్లి నాదమునికి నివాళులర్పించి నాదముని భార్య కల్పనను పిల్లలను ఓదార్చి ధైర్యం చెప్పాడు.

వైసిపి రూరల్ బీసీ సెల్ అధ్యక్షుడిగా ఏకాంబరం

విశాలాంధ్ర-పలమనేరు: రూరల్ మండలం వైసిపి బిసి సెల్ అధ్యక్షులు గా సముద్రపల్లి వైస్ సర్పంచ్ ఏకాంబరం నియామక పత్రంను ఆదివారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఏకాంబరం మాట్లాడుతూ... నాకు ఈ అవకాశం ఇచ్చిన పెద్దలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, జిల్లా అధ్యక్షులు కరుణాకర్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే వెంకట్ గౌడ కి, రూరల్ జడ్పీటీసీ మల్లికా రంగనాథంకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ విధివిధానాలకు అనుగుణంగా రూరల్ మండలంలో పని చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలంలోని చెర్లోపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1985-86 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం హర్షాతిరేకాల మధ్య కలుసుకున్నారు. చిన్ననాటి మిత్రులను నాలుగు దశాబ్దాల తర్వాత తిరిగి చూసి హర్షభరితులయ్యారు. ఒకరినొకరు ఆప్యాయంగా ఆలింగనం చేసుకొని, స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల జీవితంలో జరిగిన తీపి జ్ఞాపకాలను మళ్ళీ గుర్తు చేసుకుంటూ నవ్వుల పరవశంలో తడిశారు. కుటుంబ వ్యవహారాలు, జీవితంలో జరిగిన మార్పుల గురించి చర్చించుకున్నారు. కొందరు తాతలు, అవ్వలుగా మారినట్టు తెలియజేయడంతో హాస్యంతో కూడిన సరదా సంభాషణలు చోటు చేసుకున్నాయి. ఈ సందర్భంగా వారికి విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు సుధాకర్ నాయుడు, శివలక్ష్మి లను ఘనంగా సన్మానించారు. పాదాభివందనం చేసి ఆశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం అందరూ కలిసి సామూహికంగా భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోటీశ్వరనాయుడు, కొత్తపాటి మునీశ్వర్ రెడ్డి, జానకిరామరెడ్డి, మురళీనాయుడు, ఉమామహేశ్వరరెడ్డి, మునిక్రిష్ణారెడ్డి, జ్యోతి, హేమలత, లక్ష్మి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

నాల్గవ తరగతి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా బాలసుబ్రమణ్యం

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు ఎన్జీవో హోంలో తాలూకా పరిధిలోని నాల్గవ తరగతి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.సుబ్రహ్మణ్యం అధ్యక్షతన తాలూకా కార్యవర్గ ఎన్నికలు నిర్వహించగా, అన్ని పదవులకు ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. ఎన్నికైన వారిలో అధ్యక్షుడుగా పి.బి. బాలసుబ్రమణ్యం, గౌరవాధ్యక్షులుగా సాంబయ్య, కార్యదర్శిగా పి.రవి, కోశాధికారిగా జి.రఘు, ఉపాధ్యక్షులుగా డి.అనిత, పి.పురుషోత్తం, సంయుక్త కార్యదర్శిగా హరీష్, ప్రచార కార్యదర్శిగా గురుమూర్తి ఎన్నికయ్యారు. ఎన్నికైన కార్యవర్గాన్ని పూలమాలలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎన్జీవో సంఘ అధ్యక్షుడు ఆనందబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగుల ప్రధాన సమస్యలైన పిఆర్సీ, ఐ.ఆర్., డిఎ, సరెండర్ లీవ్ తదితర సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే, గుడియాత్తం రోడ్ నందు మైన్స్ కార్యాలయం ప్రక్కన ఉన్న సంఘ ఖాళీ స్థలంలో సంఘం కార్యాలయ భవనం నిర్మాణానికి తీర్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో సంఘ జిల్లా అధ్యక్షుడు మునిక్రిష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, జిల్లా గౌరవాధ్యక్షుడు పి.హరికృష్ణ, ఎన్జీవో మేనేజర్ నారాయణ తదితరులు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న దుర్యోధన వధ

భక్తిశ్రద్ధలతో అమ్మవారి అగ్నిగుండ ప్రవేశం

నేడు శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామికి పుష్పయాగం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలంలోని దుర్గసముద్రం గ్రామంలో శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి వార్షిక మహాభారత మహోత్సవంలో భాగంగా ఆదివారం దుర్యోధనవధ కార్యక్రమం వైభవంగా జరిగింది. దుర్యోధనవధ ఘట్టం ప్రేక్షకులను ఆకట్టుకుంది. గంగ మడుగులో దాక్కుని ఉన్న దుర్యోధనుని భీమసేనుడు పట్టుకొని యుద్ధానికి దుర్యోధన ప్రతిమ దగ్గరకు లాక్కుని వచ్చే సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం దుర్యోధనుని మట్టి ప్రతిమపై భీమ, దుర్యోధన ముష్టియుద్ధం సాగించారు. దుర్యోధన వధ ఘటంలో కళాకారులు రాగయుక్తంగా ప్రేక్షకులకు అర్థమయ్యే రీతిలో దుర్యోధన, భీముని పాత్రధారులు దుర్యోధన వధ ఘట్టంలోని, పద్యాలు, పాటలను సంగీత స్వరాలతో కూడిన గానంతో పాడారు. చివరగా భీమసేనుడు దుర్యోధనుని తొడపై గదతో కొట్టి వధించాడు. దుర్యోధన వధతో మహాభారత యజ్ఞం మహాభారత ఉత్సవాలు ముగిసాయి.

భక్తిశ్రద్ధలతో అమ్మవారి అగ్నిగుండ ప్రవేశం. దుర్గసముద్రం గ్రామంలోని శ్రీద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అగ్నిగుండ ప్రవేశం కార్యక్రమాన్ని భక్తులు ఆదివారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అగ్నిగుండంపై అగ్ని నిప్పులను పరిచి అగ్ని గుండానికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్నానాలు ఆచరించి, అమ్మవారి కంకణాల కట్టుకొని, వేప పత్రి చేతుల పట్టుకుని శ్రీ ద్రౌపదీ అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని నెత్తిన పెట్టుకుని ఓం శక్తి నామస్మరణలు నడుమ సుమారుగా 500 మంది పైగా అగ్నిగుండ ప్రవేశం చేసినట్లు ఆలయ ధర్మకర్త మిట్టపల్లి ప్రసాద్ రెడ్డి తెలిపారు. నేడు పుష్పయాగం దుర్గసముద్రం గ్రామంలోని శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి వార్షిక మహాభారత ఉత్సవాల సందర్భంగా సోమవారం ఉదయం 10గంటలకు ఆలయంలో పుష్ప యాగం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పుష్పయాగం కార్యక్రమానికి భక్తులు, మహిళలు, విశేషంగా పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

హిందూ ముస్లిం ఐక్యతకి ప్రతీక కార్వేటినగరం

- సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ

విశాలాంధ్ర-కార్వేటినగరం: హిందూ ముస్లిం ఐక్యతకి ప్రతీక కార్వేటినగరం అని సి పిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. ఆదివారం ఎస్టియు నాయకుడు, ఉపాధ్యాయులు డంకా హమీద్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం కార్వేటినగరంలో జరిగింది. ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ, మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి హాజరయ్యారు. హిందూ ముస్లిం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సన్మాన సభకు గాజుల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నారాయణ మాట్లాడుతూ ఇక్కడికి వచ్చి చూస్తుంటే బాల్యంలో కార్వేటనగరంలో నిర్వహించిన కార్యక్రమాలు గుర్తుకు వస్తున్నాయని, ఈ ప్రాంతానికి తనకు 50ఏళ్ల అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. ఇక్కడ ఏం చేస్తున్న హిందూ, ముస్లిం ప్రజలు కలిసి మెలసి ఐక్యతకి ప్రతీక కార్వేటినగరం అని అన్నారు. అనంతరం హమీద్ కుటుంబాన్ని శాలువాలతో సత్కరించారు. మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ డంకా హమీద్ బాషా ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేశారని పేర్కొన్నారు. సభ దక్షులు గాజుల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎక్కడ పని చేసినా ఆయా పాఠశాలలో మంచి పేరు తెచ్చుకున్న ఏకైక ఉపాధ్యాయుడు, స్నేహశీలి హమీద్ బాషా అన్నారు. ఆయన చేసిన సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలరెడ్డి, జిల్లా మాజీ వైద్య అధికారి డాక్టర్ రవిరాజు, హెచ్ ఎంలు, నరేంద్ర కుమార్, మర్రి శేఖర్, మోహనమ్మ, మర్రి ముని రాజా, యువరాజు, హేమచంద్ర రెడ్డి, గురుమూర్తి, జయప్రద, హెచ్ఎంల జిల్లా యూనియన్ సంఘ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, దేవయ్య, వెంకటరమణ, స్థానిక సర్పంచ్ ధనంజయ వర్మ, ధర్మరాజుల గుడి ఆలయ అధ్యక్షులు రవి యాదవ్, షేక్ సంధాని పాల్గొన్నారు.

ఎల్వీ సుబ్రహ్మణ్యం చేసిన వ్యాఖ్యలను ఖండించిన టిటిడి

విశాలాంధ్ర-తిరుపతి: ఏఐ విధానంపై మాజీ ఈవో, సీనియర్ ఐఏఎస్ అధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం చేసిన వ్యాఖ్యలను ఖండించిన టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు టిటిడిలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ విధానం అమలు చేయాలనే అంశాన్ని తప్పుబడుతూ మాజీ ఈవో, సీనియర్ ఐఏఎస్ అధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం చేసిన వ్యాఖ్యలను ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు ఖండించారు. తిరుమలలో శ్రీవారి క్యూ కాంప్లెక్సులలో సామాన్య భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలు దృష్టిలో పెట్టుకొని ఉచితంగా గూగుల్ / టిసిఎస్‌లతో పాటు ఇతర సంస్థల సహకారంతో అధునాతన ఏఐ టెక్నాలజీ ఉపయోగించి నిర్దేశించిన సమయం లోపు భక్తులకు దర్శనం కల్పించాలని టిటిడి పాలకమండలి చర్చించి నిర్ణయించిందని టిటిడి ఛైర్మన్ తెలిపారు. తిరుమలలో ఏఐ టెక్నాలజీ నిరుపయోగమని వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని, ఇలాంటి మాటలు భక్తుల్లో గందరగోళం సృష్టించేలా ఉన్నాయన్నారు. ఎల్వీ సుబ్రహ్మణ్యం చేసిన వ్యాఖ్యలు సబబు కాదన్నారు.

మంత్రికి ఘన స్వాగతం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతి పర్యటనకు విచ్చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు ఆదివారం రేణిగుంట విమానాశ్రయంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు హరీష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఆయనను దుశ్శాలువాతో సత్కరించి శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల చిత్రపటం, తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

చిన్నారుల నృత్యాలు అదరహో

శిల్పారామం వేదికగా ఆదివారం సాయంత్రం నిర్వహించిన వారాంతరపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విశ్వేశ్వర నృత్యాలయ శిష్య బృందాల కూచిపూడి, జానపద నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అదరహో అనిపించి విశేషంగా ఆకట్టుకున్నాయి. సాయినాథ్ నాట్య గురుత్వంలో శిక్షణ పొందుతున్న చిన్నారులు తాండవం, శ్రీమన్నారాయణ, అలరులు కురియాల అలవేలుమంగ, దేవ దేవం భజే, గంధం పుయ్యరుగా, తక్కువేమి మనకు రాముడు ఒక్కడుండు, మూషిక వాహన, పలికే బంగారం ఆయన, కొండల్లో నెలకొన్న, అదివో అల్లదివో, అబ్బ వాడు ఎంత సక్కనోడే, బుట్ల బుట్ట చీర కట్టి, బొమ్మంచు రైక తోడికి, ఒళ్ళలమ్మా ఒళ్ళలా వంటి పాటలతో నృత్యాలతో ప్రేక్షకులను ముగ్ధుల్ని చేశారు. - విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్

కర్ణాటక గవర్నర్‌ను కలిసిన కలెక్టర్

విశాలాంధ్ర-చిత్తూరు: బెంగళూరు నుంచి తిరుమల స్వామివారి దర్శనానికి వెళ్తున్న కర్ణాటక రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లోట్‌ను ఆదివారం కలెక్టర్ సుమిత్‌కుమార్ చిత్తూరులో మర్యాదపూర్వకంగా కలిశారు. బెంగళూరు నుంచి రోడ్డు మార్గం ద్వారా చిత్తూరు ఆర్అండ్‌బి అతిథి గృహానికి కర్ణాటక గవర్నర్ చేరుకున్నారు. అక్కడ కొంతసేపు విశ్రాంతి తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గవర్నర్ రోడ్డు మార్గం ద్వారా తిరుపతి బయలుదేరి వెళ్లారు.

ఎన్‌హెచ్ 16 - శ్రీసిటీ కూడలిలో మౌలిక వసతుల అభివృద్ధి

- పారిశ్రామిక రవాణా బలోపేతం కొరకు గ్రేడ్-సెపరేటెడ్ జంక్షన్ నిర్మాణం

విశాలాంధ్ర-సత్యవేడు: పారిశ్రామిక రవాణా సదుపాయాలను మెరుగు పరిచే చర్యల్లో భాగంగా జాతీయ రహదారి-16 (ఎన్‌హెచ్ -16)లోని శ్రీసిటీ ముఖద్వారం (ఎంట్రీ పాయింట్) వద్ద దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మౌళిక వసతుల అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జాతీయ రహదారి ప్రాజెక్టు పనులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, సీఎం చంద్రబాబులు వర్చువల్‌గా పునాది వేశారు. వీటిలో ఫ్లైఓవర్లు, బైపాస్‌లు, రోడ్డు విస్తరణ, ఓవర్‌బ్రిడ్జిల నిర్మాణం ఉన్నాయి. ఇవన్నీ ఆంధ్రప్రదేశ్‌ను లాజిస్టిక్స్, పారిశ్రామిక శక్తి కేంద్రంగా మార్చడం లక్ష్యంగా నిర్దేశించబడ్డాయి. శ్రీసిటీ ఎంట్రీ పాయింట్ వద్ద కీలక మౌళిక సదుపాయాల ప్రాజెక్టులో రూ.45కోట్ల పెట్టుబడితో 900మీటర్ల గ్రేడ్-సెపరేటెడ్ జంక్షన్ నిర్మించనున్నారు. ఇది ఎన్‌హెచ్ -16పై ఎలాంటి అంతరాయం లేకుండా ట్రాఫిక్ ప్రవాహాన్ని కొనసాగిస్తోంది. తద్వారా, శ్రీసిటీలోకి ప్రవేశించే, నిష్క్రమించే వాహనాలకు ప్రత్యేక అండర్‌పాస్ సదుపాయం కలుగుతుంది. ఇష్టారాజ్యంగా లింక్ రోడ్ల ద్వారా జాతీయ రహదారిపై ప్రవేశించడం, రోడ్డుపై వాహనాలను ఆపడం వంటి సమస్యలకు 'చెక్' పెడుతుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన అనంతరం శ్రీసిటీ, చెన్నై, నెల్లూరు, కృష్ణపట్నం పోర్టు వంటి కీలక గమ్యస్థానాల మధ్య కనెక్టివిటీని గణనీయంగా పెంచుతుంది. కార్గో ట్రక్కులు, కార్మికుల రవాణా బస్సులకు ఏర్పడే జాప్యాలను తగ్గించడంలో సహాయపడుతుంది. ప్రస్తుతం, హైవే కూడలి వద్ద భారీ వాహన ట్రాఫిక్ కారణంగా ఆల్‌స్టామ్ మెట్రో కోచ్ ట్రాలీలు, భారీ విఆర్వి ట్యాంకులు వంటి పొడవాటి కార్గో వాహనాలు ఎన్‌హెచ్ -16లో ప్రవేశించడానికి తీవ్రఇబ్బందిని ఎదుర్కొంటున్నాయి. అదేవిధంగా, శ్రీసిటీలోకి ప్రవేశించే, నిష్క్రమించే ఉద్యోగుల రవాణా బస్సులు గణనీయమైన జాప్యాన్ని చవిచూస్తున్నాయి. కొత్తగా ఏర్పాటు కానున్న 'గ్రేడ్ సెపరేటర్' ఈ అడ్డంకులను తొలగిస్తుంది. ఈ అభివృద్ధిని స్వాగతించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, "దీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న ఈ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చి నందుకు సంతోషంగా ఉంది. ఇది కార్గో ఇతర వాహన రవాణాను చాలా సులభత రం చేస్తుంది. పరిశ్రమలు, ఉద్యోగులకు అత్యంత ప్రయోజనాన్ని చేకూరుస్తుంది" అని అన్నారు. సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీల చురుకైన నాయకత్వంలోని ఈ రాష్ట్రవ్యాప్త మౌళిక వసతుల ప్రాజెక్టులు రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిలో ఒక ప్రధాన ముందడుగుగా ఆయన పేర్కొన్నారు. ఇది వైజాగ్-చెన్నై పారిశ్రామిక కారిడార్ సామర్థ్యాన్ని విస్తరించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు విస్తృత ఆర్థిక అవకాశాల సృష్టికి సహకరిస్తుందని డాక్టర్ సన్నారెడ్డి అభిప్రాయపడ్డారు.

విశాలాంధ్ర విలేకరులు కావలెను

విశాలాంధ్ర తిరుపతి, చిత్తూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.

ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.

పనిచేయవలసిన మండలాలు :

తిరుపతి, వడమాలపేట, నగరి, నారాయణవనం, నాగలాపురం, వరదయ్యపాలెం, వాకాడు, చిట్టమూరు, పెళ్లకూరు, డక్కిలి, వెంకటగిరి రూరల్, ఎర్రవారిపాలెం, ఐరాల, తవణంపల్లి, యాదమరి, శాంతిపురం, గుడిపల్లి.

వివరాలకు: 9490952134